## సమస్యల పరిష్కారానికి అధికారుల కృషి




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో రెండు రోజుల ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం..




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 240 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 25 ఆగస్టు 2026


# తెలంగాణ ప్రజలను కేంద్రం అవమానించింది

**అమెరికా పర్యటనకు అనుమతిపై రేవంత్ తీవ్ర ఆగ్రహం**

**ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్య**

**విదేశాల్లో స్పందిస్తే దేశద్రోహి అనేవారని వెల్లడి**

**అమెరికాకు తెలంగాణ అధికారులను పంపినట్లు ప్రకటన**

**ఆక్స్‌ఫర్డ్‌తో తెలంగాణ ఒప్పందం చేసుకోనుందని వెల్లడి**




**హైదరాబాద్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

**మిగతా 2లో...**




# స్వదేశీ విత్తనాలకే ప్రాధాన్యం ఇవ్వాలి

**ఏలూరు జిల్లా ముసునూరులో కొత్త మొక్కజొన్న వంగడం ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి**



**ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రశంసలు**

**రాష్ట్ర ప్రగతిని కాంక్షించే జాతీయవాది అంటూ కితాబు**

**రైతులే దేశానికి వెన్నెముక అని స్పష్టం చేసిన రాధాకృష్ణన్**


**ఒక రైతు విజయాన్ని ఉదాహరణగా చూపుతూ తన అనుభవాన్ని పంచుకున్న వైనం**

**ఏలూరు ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక నిజమైన జాతీయవాది అని, అదే సమయంలో రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కొనియాడారు. ఆయన జాతీయవాదం రాష్ట్ర ప్రగతికి ఏమాత్రం అడ్డురాదని, ఇదే ఆయనలోని గొప్పతనమని ప్రశంసించారు **మిగతా 2లో...**

## కళ్యాణ లక్ష్మీ కేసులో ప్రభుత్వానికి స్వల్ప ఊరట

**దివ్యాంగ వధువులకు సాయాం**

**కొనసాగించాలని హైకోర్టు ఆదేశం**




**హైదరాబాద్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి స్వల్ప ఊరట లభించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద దివ్యాంగ వధువులకు అందిస్తున్న అదనపు సాయాన్ని కొనసాగించేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వీరికి


**మిగతా 2లో...**

# శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యం

**ఆయా వర్గాల అభివృద్ధికి కమిటీలు కృషి చేయాలి**

**బడ్జెట్ కేటాయింపులు సమీక్షించుకోవాలి**

**శాసనమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం ప్రసాద్**



**హైదరాబాద్, 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని,ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా చూడడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కమిటీలు నిత్యం మానీటరింగ్ చేస్తూ, ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందించాలన్నారు. మైనారిటీల విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక **మిగతా 2లో...**

## ఫేక్ సమాచారాన్ని వ్యాప్తి చేస్తే కఠిన సైబర్ చర్యలు

**ఏపీలో స్థానిక ఎన్నికలంటూ ప్రచారం.. ఎస్ఈసీ హెచ్చరిక**

**సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న స్థానిక ఎన్నికల షెడ్యూల్ ఫేక్ అని వెల్లడి**

**అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని ప్రజలకు ఎన్నికల సంఘం సూచన**

**100 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు ప్రారంభం**

**కొత్తగా 33.33 శాతం బీసీ రిజర్వేషన్ల ప్రతిపాదన**



**అమరావతి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ అంటూ సోషల్ మీడియా, వాట్సాప్‌లలో విస్తృతంగా ప్రచారమవుతున్న సమాచారం పూర్తిగా అవాస్తవమని, నకిలీదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. ఈ ఫేక్ షెడ్యూల్‌ను ప్రజలు నమ్మవద్దని, ఇతరులకు ఫార్వార్డ్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలను వ్యాప్తి చేసే వారిపై కఠినమైన సైబర్ చట్టాల కింద చర్యలు తీసుకుంటామని **మిగతా 2లో...**




# ఫీజు బకాయిల రగడ..

**హైదరాబాద్‌లో బీజేపీ నేత రాంచందర్ రావు 48 గంటల దీక్ష**

**రూ. 15,000 కోట్ల బకాయిలతో 40 లక్షల విద్యార్థులకు నష్టమని ఆరోపణ**

**రాంచందర్ రావుది రాజకీయ డ్రామా అని కొట్టిపారేసిన మంత్రి పొన్నం**

## తెలంగాణలో నేడు పాలిటెక్నిక్ కాలేజీల బంద్

**జీవో 97ను వ్యతిరేకిస్తూ ఏబీవీపీ ఆందోళన**

**రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కాలేజీల బంద్‌కు పిలుపు**

**జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్**




**హైదరాబాద్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 97పై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నేడు (మంగళవారం) రాష్ట్రవ్యాప్త పాలిటెక్నిక్ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చింది. పాలిటెక్నిక్ కళాశాలలను **మిగతా 2లో...**

# పవన్ కళ్యాణ్ చొరవతో తీరుతున్న పులివెందుల దాహార్తి

**పులివెందుల తాగునీటి పథకానికి పునరుజ్జీవం**


**జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధారల కింద సుమారు రూ. 280 కోట్ల కేటాయింపులు**

**‹96 శాతం ఓవరాల్ ప్రాజెక్టు పనులు.. 99 శాతం పైప్‌లైన్ నిర్మాణం పూర్తి**

**తుది అంకానికి నీటి శుద్ధి ప్లాంట్ పనులు**

**పులివెందుల పట్టణం, గ్రామీణం, సింహాద్రిపురం మండలాల్లో 100 శాతం పూర్తయిన పనులు**

**లింగాల మండల పరిధిలో 24 ఆవాసాలకు తాగునీటి సరఫరా**



# స్వదేశీ విత్తనాలకే ప్రాధాన్యం ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

ఏలూరు జిల్లా ముసునూరులో జరిగిన నాన్-జీఎంఓ హై ఎక్స్‌పాన్షన్ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తన ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ చంద్రబాబు పాలనా దక్షతపై ప్రశంసల జల్లు కురిపించారు. ముసునూరు గ్రామాన్ని ఒక విజయగాథగా తీర్చిదిద్దినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం తనకు వ్యక్తిగతంగా ఎంతో ప్రత్యేకమైందని, ఎందుకంటే ఇది భారతీయ రైతుల పురోగతికి సంబంధించినదని ఉపరాష్ట్రపతి అన్నారు. తన ప్రసంగంలో ఒక ఆసక్తికరమైన అనుభవాన్ని పంచుకున్నారు. "రెండు నెలల క్రితం 'దినమలర్' అనే తమిళ పత్రికలో మొక్కజొన్న పరిశ్రమలో పారిశ్రామికవేత్త పట్టాభి రామారావు సాధించిన అసాధారణ విజయాల గురించి చదివాను. ఒకే ఒక్క వ్యవసాయ ఉత్పత్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఆయన స్ఫూర్తిదాయక ప్రస్థానం నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. వెంటనే ఆయనకు అభినందనలు తెలుపుతూ ఒక లేఖ రాశాను" అని వివరించారు. ఆ తర్వాత పట్టాభి రామారావు తనను కలిసి పాప్‌కార్న్‌ను బహుకరించారని గుర్తుచేసుకున్నారు.




ఈ ఘటన తర్వాత జరిగిన ఒక యాదృచ్ఛిక సంఘటనను ఉపరాష్ట్రపతి సభతో పంచుకున్నారు. కొద్దిరోజులకే ఉపరాష్ట్రపతి భవన్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సమావేశం జరిగిందని, ఆ సమావేశంలో పట్టాభి ఇచ్చిన పాప్‌కార్న్‌ను అందరికీ అందించానని తెలిపారు. ఒక భారతీయ రైతు వ్యవస్థాపక శక్తిని, ఆయన పండించిన ఉత్పత్తి సత్తాను చాటిచెప్పడానికే ఈ ఉదాహరణను చెబుతున్నానని రాధాకృష్ణన్ అన్నారు.

రైతులే ఈ దేశానికి వెన్నెముక అని ఆయన పునరుద్ఘాటించారు. జీడీపీ, అభివృద్ధి గురించి మనం మాట్లాడక ముందే తరతరాలుగా ఈ నాగరికతకు అన్నం పెట్టింది రైతేనని అన్నారు. "మన పండుగలు, పంచాంగాలు, కాలగమన భావన సైతం విత్తనం వేయడం నుంచి పంట కోయడం వరకు సాగిన వ్యవసాయ చక్రం ఆధారంగానే రూపుదిద్దుకున్నాయి. జనవరి 14న దేశమంతటా ఆంధ్రప్రదేశ్‌లో మకర సంక్రాంతి, పంజాబ్‌లో లోహ్రీ, తమిళనాడులో పొంగల్, అస్సోంలో బిహు అంటూ పంటల పండుగను జరుపుకుంటాం. ఇంతటి వైవిధ్యభరితమైన మన దేశాన్ని వ్యవసాయం ఏకం చేస్తోంది" అని ఆయన వివరించారు. ప్రస్తుత ధరల ప్రకారం దేశ స్థూల విలువ జోడింపులో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా దాదాపు ఐదో వంతు ఉందని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కోర్టెవా పాప్‌కార్న్‌కా ఎండీ ఎస్పీబీ పట్టాభి రామారావు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి కలిసి కొత్త వంగడాన్ని ఆవిష్కరించి, పలువురు రైతులను సత్కరించారు.

# శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి


సంక్షేమం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, నిజమైన ప్రయోజనాలను అందించేలా చూడాల్సిన బాధ్యత ఈ కమిటీపై ఉన్నదన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలతో పాటుగా, అధికారుల ద్వారా తగు సమాచారాన్ని తెప్పించుకుని షెడ్యూల్ కులాలకు సంబంధించిన పథకాల అమలులో లోటుపాట్లను సమీక్షించి ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు అనుగుణంగా ఖర్చుపై సమగ్రంగా వివరణలను తీసుకోవాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...తాను కూడా 2008 లో షెడ్యూల్ కులాల కమిటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించానన్నారు. తెలంగాణ ఎప్పటినుంచో 'గంగా- జమున తెహజీబ్'కు ఒక గొప్ప ప్రతీకగా నిలుస్తోంది. హిందువులు, ముస్లిములు, క్రిష్టియన్లు మరియు ఇతర మైనారిటీ సోదరులు తరతరాలుగా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి జీవిస్తూ, పండుగలు, భాషలు, ఆహారం, సంస్కృతులను పంచుకుంటూ, అన్నింటికంటే ముఖ్యంగా ప్రేమ, విశ్వాసాలతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్ర జనాభాలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా ఉన్నారు. ఈ కమిటీ షెడ్యూల్ కులాల అభ్యున్నతి, సంక్షేమం కొరకు పనిచేస్తూ వారి ప్రాథమిక అవసరాలను గుర్తించి, అందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కమిటీ సభ్యులు తమ అనుభవం, అవగాహనతో అధికారులతో కలిసికట్టుగా పనిచేసి ప్రజాప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి, మైనారిటీలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో శాసనమండలి మైనారిటీల సంక్షేమ కమిటీ,షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ సమావేశమయ్యింది. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ లు హాజరయ్యారు. మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ తోట లక్ష్మీకాంతా రావు, సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, పాయల్ శంకర్ కూడా హాజరయ్యారు. శాసనమండలి ÷ూఅ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం , సభ్యులు వెడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కవ్వంపల్లి సత్యనారాయణ, విజయుడు, శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యలు, శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతిలు కూడా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో చైర్మన్, స్పీకర్, మరియు సెక్రటరీలు అభినందనలు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ చొరవతో తీరుతున్న పులివెందుల దాహార్తి

**అమరావతి ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):**

జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార కింద రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తాగునీటి ప్రాజెక్టులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రారంభించి నిర్లక్ష్యం చేసిన పథకాలకు సైతం ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి ముందుకు తీసుకువెళు న్నారు. వైఎస్సార్ కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకం నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేసేందుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను తిరిగి గాడిలో పెట్టి వేగవంతంగా పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. దాదాపు రూ. 426 కోట్ల విలువైన 96 శాతం పనులు పూర్తి చేసి నిబద్ధత చాటుకున్నారు.

ఏడు మండలాల పరిధిలో ఐదున్నర లక్షల మంది ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ. 480 కోట్ల అంచనా వ్యయంతో జల్ జీవన్ మిషన్ కింద ప్రారంభమైన పులివెందుల మెగా వాటర్ గ్రిడ్ పథకం పనులు గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సమృద్ధిగా ఉన్నప్పటికీ పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంలో శ్రద్ధ



చూపలేదు. చేపట్టిన పనుల్లో కడా నాణ్యత లేదు. కటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జల్ జీవన్ మిషన్ పనుల మీద జరిగిన తొలి సమీక్షలోనే పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పథకాలను సైతం ప్రాధాన్య క్రమంలో ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. 2024లో కటమి ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి జల్ జీవన్ మిషన్ గడువు కడా పూర్తి కావడంతో, కేంద్రం వద్ద ఉన్న మిగులు నిధులు ఖర్చు చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఉప ముఖ్యమంత్రివర్యులు, కటమి నాయకులు చేసిన ప్రయత్నాల ఫలంగా జల్ జీవన్ మిషన్‌ను మరో 4 ఏళ్ల పాటు పొడిగించేందుకు కేంద్రం అంగీకారం తెలపడంతో పులివెందుల మెగా తాగునీటి సరఫరా పథకం తిరిగి ఊపిరి పోసుకుంది.

అప్పటి నుంచి పవన్ కళ్యాణ్ గారి ప్రత్యేక చొరవతో దాదాపు రూ. 280 కోట్లు ఒక్క పులివెందుల పథకానికే కేటాయించి వేగంగా పనులు చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో అరకొర పైప్‌లైన్లు వేయడం మినహా పెద్దగా పనులేమీ పూర్తి కాలేదు. కటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 96 శాతం పనులు పూర్తి చేశారు. అందులో పులివెందుల, సింహాద్రిపురం మండలాలకు ఇప్పటికే ఈ పథకం ద్వారా తాగునీరు అందుతోంది. పులివెందుల పట్టణానికి సంబంధించిన పనులు కడా 100 శాతం పూర్తయ్యాయి. లింగాల మండలం పరిధిలో 27 ఆవాసాలకు గాను 24 ఆవాసాలకు త్వరలో తాగునీరు అందుతోంది. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో కీలకమైన ఇంటేక్ వెల్ పునరుద్ధరణ పనులు పూర్తి కాగా, 65 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్లు కడా అందుబాటులోకి వచ్చాయి. 1,111 కిలోమీటర్ల పైప్‌లైన్‌కు గాను 1,106 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఓవర్‌హెడ్ ట్యాంకులు, గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ల నిర్మాణం కడా దాదాపు తుది దశకు చేరింది. కటమి ప్రభుత్వం తాగు నీరు వంటి ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లాలని పవన్ కళ్యాణ్ చేసిన నిర్దేశం మేరకు పులివెందుల మెగా వాటర్ గ్రిడ్ పనులను గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు వేగంగా ముందుకు తీసుకువెళ్తున్నారు.

# తెలంగాణ ప్రజలను కేంద్రం అవమానించింది

మొదటిపేజీ తరువాయి

టీబీజేపీ ఎంపీలు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా? టీబీజేపీ ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి అవసరం లేదా? అని ప్రశ్నించారు. 'నా పర్యటనను అడ్డుకోవడమంటే.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్ష చూపించడమే. నా పర్యటనను అడ్డుకున్నారు.. మా లక్ష్యాలను అడ్డుకోలేరు. నాది చాటుమాటు పర్యటన కాదు.. అధికారిక పర్యటన. విదేశాల్లో ఉండగా స్పందిస్తే.. దేశద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి కేంద్రం వైఖరిపై మాట్లాడుతున్నా. ఏ విదేశీ పర్యటన అయినా భారత ఎంబసీ పర్యవేక్షిస్తుంది. మా పర్యటన వివరాలను వారే కేంద్రానికి తెలియజేస్తారు. ఇందులో రహస్యం ఏముంది' అని ప్రశ్నించారు. కేంద్రానికి తెలంగాణ అంటే చులకన, చిన్నచూపు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. తన పర్యటనను అడ్డుకోవడం పూర్తిగా వివక్షే అని అన్నారు. ఈ అంశాన్ని రాహుల్, ఖర్గే పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని తెలిపారు. విదేశాంగశాఖ అధికారి బీజేపీలో చేరడం మంచిదని హితవుపలికారు. కాంగ్రెస్ సీఎంననే తన పర్యటనను అడ్డుకున్నారని ఆరోపించారు. మెట్రో సహా చాలా




అంశాల్లో కేంద్రం సహకరించట్లేదన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మోదీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు తప్ప.. ఇతర ప్రాంతాల అభివృద్ధి అవసరం లేదన్నారు. కేంద్రం వివక్షను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం నన్ను అడ్డుకున్నా. నా లక్ష్యాన్ని అడ్డుకోలేదన్నారు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది. మన రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి. ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్‌కు రావాలని మోదీ చూస్తున్నారు. తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతాం. దీన్ని వదిలిపెట్టేది లేదు. మమ్దానీ న్యూయార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయర్. ఆయనేమీ అసాంఘిక శక్తికాదు కదా అని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా పాక్ వెళ్లి ఆయన మిత్రుడితో కలిసి బిర్యానీ తిని రాలేదా? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా? మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లింది. నిరంకుశత్వం పెరిగింది. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం.. ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. వారికి అమెరికా పర్యటనలకు అనుమతులు వస్తున్నాయి. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడంలేదు. నేనూ హార్వర్డ్ యూనివర్సిటీలో చదివాను. ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి నాకు ఆహ్వానం ఉందన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ కేసులో ప్రభుత్వానికి స్వల్ప ఊరట

మొదటిపేజీ తరువాయి

ఈ పథకాల వర్తింపుపై విధించిన స్టేను హైకోర్టు సోమవారం ఎత్తివేసింది. దివ్యాంగులకు మినహా మిగిలిన వారికి ఈ రెండు పథకాలపై విధించిన స్టే కొనసాగుతోందని స్పష్టం చేసింది. అయితే దీనిపై వాదనలు వినిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల గడువు కోరింది. ఈ పథకాల కింద సాధారణ లబ్దిదారులతో పోలిస్తే దివ్యాంగ వధువులకు 25 శాతం అదనంగా ఆర్థిక సాయం అందించేలా గతంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. సోమవారం ఈ పథకాల అమలుపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. దివ్యాంగుల హక్కుల చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఈ ప్రత్యేక ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనానికి స్పష్టం చేశారు. ప్రభుత్వ వాదనలతో ధర్మాసనం ఏకీభవించింది. దీంతో దివ్యాంగ వధువులకు ఈ పథకాల కొనసాగింపునకు ఆదేశించింది.

## ఫేక్ సమాచారాన్ని వ్యాప్తి చేస్తే కఠిన సైబర్ చర్యలు

మొదటిపేజీ తరువాయి

సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు.

ఎన్నికల కమిషన్ అధికారిక చిహ్నాలు, లోగోలను దుర్వినియోగం చేసి కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ నకిలీ షెడ్యూల్‌ను సృష్టించి ప్రచారం చేస్తున్నారని పునేఠా తెలిపారు. ఈ షెడ్యూల్‌పై స్పష్టత కోరుతూ తమ కార్యాలయానికి అనేక ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి సమాచారమైనా అధికారిక పత్రికా ప్రకటనల ద్వారా లేదా మీడియా సమావేశాల ద్వారా మాత్రమే వెల్లడిస్తామని, ప్రజలు అనధికారిక వార్తలను ఏమాత్రం పట్టించుకోవద్దని సూచించారు. ఖచ్చితమైన సమాచారం కోసం ఎస్ఈసీ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే సంప్రదించాలని కోరారు.

మరోవైపు, రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆగస్టు 19న జీవో జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా 100 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే, న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉండటం వల్ల మరో 23 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. త్వరలోనే అధికారికంగా షెడ్యూల్ విడుదల చేస్తామని, అప్పటివరకు వదంతులను నమ్మవద్దని అధికారులు స్పష్టం చేశారు.

## తెలంగాణలో నేడు పాలిటెక్నిక్ కాలేజీల బంద్

మొదటిపేజీ తరువాయి

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అనుసంధానిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97ను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను బలోపేతం చేయాల్సింది పోయి, ఈ నిర్ణయం ద్వారా వాటిని ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించింది.

ఈ నూతన విధానం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశం పొందే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా రేపు చేపట్టనున్న బంద్‌ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఏబీవీపీ విద్యార్థులకు పిలుపునిచ్చింది.

# ఫీజు బకాయిల రగడ..

### హైదరాబాద్‌లో బీజేపీ నేత రాంచందర్ రావు 48 గంటల దీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సోమవారం హైదరాబాద్‌లో 48 గంటల నిరాహార దీక్షను ప్రారంభించారు. దాదాపు రూ.15,000 కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆయన ఆరోపించారు.

ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్ల కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, తద్వారా వారు ఉన్నత విద్యకు, ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ఇదే విద్యార్థులు త్వరలో ప్రభుత్వాన్ని గద్దె దించుతారని ఆయన హెచ్చరించారు. విద్యార్థులపై రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణకు వచ్చి బకాయిలు విడుదల కోసం చొరవ చూపాలని సవాల్ విసిరారు.

**రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఈ డ్రామా: పొన్నం ప్రభాకర్**

రాంచందర్ రావు దీక్షపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే రాంచందర్ రావు ఈ తరహా డ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. చేతనైతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావాలని సవాల్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను సైతం తమ ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు బ్యాంకుల ద్వారా అడ్వాన్స్‌గా ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. అలాగే, సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులను విడుదల చేస్తామని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఇటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలవుతోందా అని ఆయన ప్రశ్నించారు.

## ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసు.. సాదిక్ ఖాన్‌కు రిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):**



రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన కాకినాడ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడు సాదిక్ ఖాన్‌కు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఘటన జరిగిన నాటి నుంచి తప్పించుకు తిరుగుతున్న అతడిని ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు, సోమవారం కాకినాడకు తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచారు. సాదిక్ ఖాన్ వేధింపుల కారణంగానే నూకరాజు కుటుంబం బలవన్మరణానికి పాల్పడిందని కాకినాడ ఎస్పీ బిందుమాధవ్ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు.కేసు దర్యాప్తు వివరాలను ఎస్పీ వెల్లడిస్తూ.. రెండు ఆత్మహత్య లేఖలు ఈ కేసులో కీలక ఆధారాలుగా నిలిచాయని తెలిపారు. నూకరాజు రాసిన లేఖతో పాటు, ఆయన కుమార్తె సౌజన్య స్కూటీలో లభించిన మరో లేఖలోనూ సాదిక్ ఖాన్ పేరు స్పష్టంగా ఉందని చెప్పారు. అతని వేధింపులు భరించలేకే ఈ తీవ్ర నిర్ణయం తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారని, ఈ ఆధారాలతోనే దర్యాప్తును ముమ్మరం చేశామని వివరించారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఇతర లేఖల గురించి తాము ఇప్పుడేమీ చెప్పలేమని, పక్కా ఆధారాలతోనే ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని స్పష్టం చేశారు.

ఘటన అనంతరం సాదిక్ తన ఫోన్లను స్విచాఫ్ చేసి పోలీసులకు చిక్కకుండా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అతడిని పట్టుకునేందుకు 10 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, ఐదు రాష్ట్రాల్లో ముమ్మరంగా గాలించారు. చివరకు మీరట్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అనంతరం సర్పవరం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ, ఐదుగురు సీఐలతో కూడిన బృందం సాదిక్‌ను విచారించింది. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో అతడిని కాకినాడ సబ్ జైలుకు తరలించారు.మరిన్ని వివరాలు రాబట్టేందుకు మంగళవారం కస్టడీ పిటిషన్ దాఖలు చేస్తామని, కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. సాదిక్ నిర్వహిస్తున్న షూటింగ్ అకాడమీపైనా పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కీలక సూచన చేసిన ఎస్పీ.. వేధింపులు ఎదురైనప్పుడు ప్రాణాలు తీసుకునే బదులు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచి, వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కేసులో నూకరాజు కుటుంబం ముందుగా ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఆయన పేర్కొనడం గమనార్హం.

# పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న నిందితుడిపై పీడీ యాక్ట్

**తల్లాడ, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):**పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి అంతర్రాష్ట్రాలకు తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్న మీర్జా జిలానీ బేగ్ (48) సం,,పై పీడీ యాక్ట్‌ను అమలు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన మీర్జా జిలానీ బేగ్ (48) సం,, రేషన్ డీలర్లు, వారి ఏజెంట్ల ద్వారా కార్డుదారులకు అందాల్సిన సబ్సిడీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడిపై తల్లాడ పోలీస్ స్టేషన్లలో పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోలు సంబంధించి మొత్తం నాలుగు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత , ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ , తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్స్‌కు



సంబంధించిన వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి కార్యకలాపాల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉద్దేశించిన ఆహార భద్రత వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని, సమాజానికి అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో పలుమార్లు కేసులు నమోదు కావడంతో పాటు, BNSS సెక్షన్ 35(3) కింద నోటీసులు జారీ చేసినప్పటికీ తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలు చేసి వైరా సిఐ వెంకట ప్రసాద్, తల్లాడ ఎస్సై వెంకట కృష్ణ నిందితుడిని అదుపులోకి తీసుకోని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగింది.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# స్వశక్తి ఇండస్ట్రీస్ ఎన్నికల్లో వెర్నియర్ కాలిపర్ ప్యానల్


### పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### ఈ నెల 26న ఎన్నికలు..

### ఆరుగురు అభ్యర్థులతో ప్యానల్

**ఉప్పల్ ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** స్వశక్తి ఇండస్ట్రీస్ అండ్ ఎంట్రప్రెన్యూర్స్ అసోసియేషన్ (ఎస్సీ, ఎస్టీ) ఎన్నికలు ఈ నెల 26న నిర్వహించనున్న నేపథ్యంలో వెర్నియర్ కాలిపర్ ప్యానల్ అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సంఘం రిజిస్ట్రేషన్ నంబర్ 289/2008 కాగా, పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారం, సభ్యుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని అభ్యర్థులు తెలిపారు.వెర్నియర్ కాలిపర్ గుర్తుపై పోటీ చేస్తున్న ప్యానల్‌లో అధ్యక్షుడిగా చందోలు బాబూరావు, ప్రధాన కార్యదర్శిగా చింతల రమేష్, జాయింట్ సెక్రటరీగా నాగలూరు నాగరాజు,




ఉపాధ్యక్షుడిగా కొండపల్లి శ్యామసుందర్‌రావు, కోశాధికారిగా పుట్టి నాగరాజు, ఆడిటర్‌గా జి. సుబ్రహ్మణ్యేశ్వరరావు బరిలో ఉన్నారు.పారిశ్రామికవేత్తలకు అవసరమైన రుణాలు, ప్రభుత్వ పథకాలు, పరిశ్రమల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్యానల్ సభ్యులు తెలిపారు. సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.సంఘ సభ్యుల కోసం గుర్తింపు కార్డులు అందజేయడం, సభ్యుల వివరాలతో ప్రత్యేక సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం, పరిశ్రమల వద్ద ఎదురయ్యే సమస్యలను ఫోన్, వాట్సాప్ ద్వారా స్వీకరించి స్పందించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అలాగే సభ్యుల కుటుంబాల సంక్షేమానికి అవసరమైన సహాయ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. పారిశ్రామికవేత్తల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని అభ్యర్థులు తెలిపారు. ఈ నెల 26న జరిగే ఎన్నికల్లో వెర్నియర్ కాలిపర్ గుర్తుపై ఓటు వేసి తమ ప్యానల్‌ను గెలిపించాలని సభ్యులను కోరారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో రెండు రోజుల ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం..

**హనుమకొండ : ఆగస్టు 24 (పి సి డబ్ల్యూ న్యూస్) :** కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో TSKC Ê Placement Cell ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల IBM SkillsBuild Intensive Training Program నేడు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అకడమిక్ జ్ఞానంతో పాటు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు, డిజిటల్ పరిజ్ఞానం మరియు ప్రాక్టికల్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ రజని లత. మరియు ప్రొఫెసర్ రాజశేఖర్. కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా



TSKC Ê Placement Cell Coordinator డా. ఎ. అనిల్ కుమార్‌లి మాట్లాడుతూ, విద్యార్థులు ఈ రెండు రోజుల శిక్షణలో చురుకుగా పాల్గొని, ట్రైనర్లతో పరస్పరం చర్చిస్తూ ప్రతి అంశాన్ని నేర్చుకోవాలని సూచించారు. నిరంతర అభ్యాసం, డిజిటల్ నైపుణ్యాలు మరియు ప్రాక్టికల్ నాలెడ్జ్ విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.IBM Trainers మిస్ వర్షిత మరియు మిస్ ఉదయశ్రీ విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణా సెషన్లను నిర్వహిస్తూ, ప్రాక్టికల్ మరియు ఇంటరాక్టివ్



విధానంలో బోధించారు.ఈ కార్యక్రమంలో డా. శ్రావణ కుమారి, డా. హరి ప్రసాద్, డా. జి.కె. కుమార్, సాగర్ నవీన్, బాలు, వందన, వినయ్, సునీత తదితర అధ్యాపకులు, ఇతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాలు, డిజిటల్ సామర్థ్యాలు మరియు కెరీర్‌కు ఉపయోగపడే ప్రాయోగిక జ్ఞానం అందించడంతో పాటు, ఉన్నత విద్య, ఇంటర్న్‌షిప్‌లు మరియు ఉద్యోగ అవకాశాలకు వారిని మరింత సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం నిరుపేదలకు తప్పని తిప్పలు

- ఇండ్లు స్థలాలు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు

### -కిరాయికి ఉంటున్న వారికి మొండి చేయి

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణిలో బొప్పాపూర్ గ్రామస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా... అద్దెకు నివసిస్తున్న వారి పేర్లు ఎల్-3 లో ఉన్నాయని, సొంత ఇండ్లు, స్థలాలు ఉన్నవారికి ఎల్-1 లో పేరు ఉందని, ప్రస్తుతం నిరుపేదలు ఇల్లు కట్టుకుందామంటే ఎల్-3 లో ఉన్నవారు అనర్హులని వారి పేర్లు ఎల్-1 లోకి మార్చినప్పుడు వారు అర్హులు అవుతారని అధికారులు తెలపడంతో, బొప్పాపూర్ గ్రామం తో పాటు మండలంలోని నిరుపేదలు కన్నీరు మున్నీరు అవుతున్నారు, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అద్దెకు ఉంటున్న వారిని అర్హులుగా ప్రకటించాలని వేడుకున్నారు.



# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




**పరకాల, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో 202627 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. సంతోష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో కనీసం 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్ లేదా సెట్ అర్హత ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ తేదీని కళాశాల ద్వారా తెలియజేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి అధికారుల కృషి

- 18 శాఖల అధికారుల హాజరు




**కల్లూరు, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమానికి మండలంలోని 18 శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు.ప్రజావాణిలో ఉపాధి హామీ పథకం, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై పలువురు ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులు దృష్టికి తీసుకువచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు లేకుండా నేరుగా తమ సమస్యలను అధికారులకు తెలియజేసేందుకు ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం రూపతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### - సబ్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**కల్లూరు, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్)** :ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపే ఉద్దేశంతో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఐఏఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు, వినతులు వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను నేరుగా సబ్ కలెక్టర్ సమర్పించవచ్చు అని తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారుల సమక్షంలో పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. ప్రజావాణికి హాజరైన ప్రజల సమస్యలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా ఫిర్యాదులను కూడా నిర్దేశిత గడువులోగా పరిష్కరించి, ప్రజలకు అవసరమైన సేవలను పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని అధికారులకు మార్గ నిర్దేశం చేశారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతికి ప్రాధాన్యతనిస్తూ, సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ బీజేపీ ఎండోమెంట్ సెల్‌లో నూతన నియామకాలు నాయకులకు కీలక బాధ్యతలు



**ఉప్పల్ ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్)** : భారతీయ జనతా పార్టీ హబ్సిగూడ డివిజన్ ఎండోమెంట్ సెల్ (ధార్మిక విభాగం)లో నూతన నియామకాలు చేపట్టారు. హబ్సిగూడ డివిజన్‌కు చెందిన టి. రాఘవేందర్ రెడ్డి, ఆర్. బుచ్చి రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి లను సామాజిక వర్గాల ప్రతినిధులుగా నియమించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులు మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా కన్వీనర్ చంద్రమౌళి కి, కో-కన్వీనర్ వల్లి నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం పూర్వ శాసనసభ్యులు బీజేపీ రాష్ట్ర నాయకులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని నూతనంగా నియమితులైన నాయకులు తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా నియమితులైన వారికి అభినందనలు తెలిపారు.

# ప్రజల ఆస్తులపై ప్రభుత్వ కన్ను 22ఏ వెంటనే రద్దు చేయాలి

**22ఏ జాబితాను వెంటనే రద్దు చేయకపోతే అసెంబ్లీని స్తంభింపజేస్తాం.. సచివాలయాన్ని ముట్టడిస్తాం మాజీ మంత్రి హరీశ్ రావు**

**ప్రజల ఆస్తులను లాక్కుంటే కాంగ్రెస్ పార్టీ మాడి మసైపోవడం ఖాయం**

**రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని అడ్డం పెట్టుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే రాహుల్ గాంధీ చోద్యం చూస్తున్నారా?**

**30 శాతం కమీషన్ల కోసమే పక్కా రిజిస్టర్డ్ ఇళ్లను నిషేధిత జాబితాలో పెడుతున్న సర్కారు**

**భూభారతి పోర్టల్ నుంచి 22ఏ జాబితాను రాత్రికి రాత్రే ఎందుకు మాయం చేశారు? పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి**

**బోడుప్పల్ 22ఏ బాధితులకు బాసటగా బీఆర్ఎస్.. సమావేశానికి హాజరై అండగా నిలిచిన హరీశ్ రావు**

**బోడుప్పల్ ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):**బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి, హేమానగర్ కాలనీలను ప్రభుత్వం అకారణంగా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన నేపథ్యంలో.. తీవ్ర ఆందోళనలో ఉన్న ఆయా కాలనీల వాసులకు బాసటగా నిలిచేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు హాజరై బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ మంద సంజీవరెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ బుచ్చిరెడ్డి తదితర స్థానిక నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ ఒక ప్రభుత్వం అనేది ప్రజల సమస్యలు పరిష్కరించాలి. ప్రజల ఇబ్బందులు తొలగించడానికి పని చేయాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు లేని సమస్యలు సృష్టించి వారిని తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తూ లాక్కోవాలని చూస్తున్నది, ఇక్కడ సమావేశంలో స్వప్న అనే సోదరి మాట్లాడుతూ.. పిల్లల పైచదువుల కోసం విదేశాలకు పంపేందుకు ఇల్లు కుదువబెట్టి లోన్ తీసుకుందామంటే మా ఇల్లు 22ఏలో ఉందని బ్యాంకులు అప్పు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేసింది. బిడ్డ పెళ్లికో, ఆపదకో ఇల్లు అమ్ముకుందామన్నా అమ్ముకోలేని అయోమయ పరిస్థితిలోకి నెట్టేశారు. 1998లో, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాం 2008లో అర్బన్ ల్యాండ్ సీలింగ్ ను ఎత్తేశారు. ఎప్పుడో రద్దయిన చట్టాన్ని మళ్లీ తెచ్చి, పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో పెట్టి వసూళ్లకు పాల్పడాలని చూస్తున్నారు. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం తన ప్రభుత్వ భూములను, ఎస్సీల అసైన్డ్ భూములను సైతం తెగనమ్ముతోంది. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డులో ఉన్న 1000 గజాల పార్కును కూడా అమ్మకానికి పెట్టారు. ఆఖరికి గుడి కట్టడానికో, బడి కట్టడానికో, దవాఖానాకో, స్మశానానికో కూడా జాగ లేని పరిస్థితి సృష్టించారు. మరోవైపు కూకట్ పల్లిలోని 1000 గజాల ప్రైవేటు ప్లే గ్రౌండ్‌ను కూడా ప్రభుత్వం తనదే అంటోంది. రాత్రికి రాత్రే ఇళ్లను యుఎల్సి కింద 22ఏలో దేనికోసం పెడుతున్నారు? ఇదంతా కేవలం 30 శాతం కమీషన్లు లాగడానికే. దళారులు వెళ్లి యజమానులను 30 శాతం కమీషన్ అడుగుతున్నారు. తప్పు చేసి నిషేధిత జాబితాలో పెట్టింది మీరు..





మీ కమీషన్ల కోసం చేసిన తప్పుకు సామాన్య ప్రజలు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ ఎందుకు తిరగాలి? ఎందుకు అప్లికేషన్లు పెట్టుకోవాలి? ఇలా ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుకోవాలని ఆలోచించడమే కాంగ్రెస్ ప్రభుత్వ తుగ్లక్ చర్యలుగా ప్రజలు భావిస్తున్నారు తెలంగాణ వ్యాప్తంగా ఏకంగా 40 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టారు. ఆఖరికి అమీన్పూర్ పోలీస్ స్టేషన్ కూడా 22ఏ లోనే ఉంది. మొత్తం హైదరాబాద్ అంతా.. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సరూర్ నగర్ లాంటి ప్రాంతాలన్నీ ఈ జాబితాలోనే ఉండటం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారు. చిన్న చిన్న విషయాలకు సీఐడీ, విజిలెన్స్ ఎంక్వయిరీలు వేసి బీఆర్ఎస్ నాయకులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం మరీ ఇంతపెద్ద తుగ్లక్ నిర్ణయం తీసుకున్న అధికారులపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.. ఢిల్లీలో 'నీట్' పరీక్ష పేపర్ లీకు గురించి యువత తిరగబడితే.. కేంద్ర మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది. నువ్వు చేసిన అవినీతి, స్కాములను ప్రజలు ఇన్నాళ్లూ భరించారు. కానీ ఇప్పుడు వాళ్ల సొంత ఇళ్లనే లాక్కుంటే మాత్రం ఊరుకునే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హైకమాండ్ ఈ రాష్ట్రాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో పెట్టింది. ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇద్దరూ రియల్ ఎస్టేట్ వ్యాపారులే. వీళ్లు రాష్ట్రాన్ని అడ్డం పెట్టుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే రాహుల్ గాంధీ చోద్యం చూస్తున్నారా? మీకు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం మాత్రమే తెలుసు.. కానీ బీఆర్ఎస్ పార్టీకి ప్రజల పక్షాన పోరాటం చేయడం తెలుసు, మీ మెడలు వంచడం తెలుసు. మీ మెడలు వంచైనా సరే ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ప్రజల ఇళ్లను 22ఏ జాబితా నుంచి తొలగించకపోతే అసెంబ్లీని స్తంభింపజేస్తాం అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తాం. వాస్తవానికి ఆన్లైన్లో భూభారతి రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో 22ఏ నిషేధిత జాబితాలను ప్రభుత్వం పూర్తిగా మాయం చేసింది. మొత్తం హైదరాబాద్ నగరాన్నే ఈ పోర్టల్ నుంచి బ్లాక్ చేశారు. ఎందుకు రాత్రికి రాత్రి ఈ పోర్టల్‌ను మాయం చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి, తక్షణమే 22ఏ ప్రొహిబిషన్ జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని, వివరాలు బయటపెట్టాలని బీఆర్ఎస్ పక్షాన తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాం.

# నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామాలుగా నాలుగు గ్రామాలను వెంటనే ప్రకటించాలి

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పుల వెంకటేష్ విజ్ఞప్తి**

**గంగాధర ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని నారాయణపూర్, ఇస్తారుపల్లి, మంగపేట, చర్లపల్లి గ్రామాలను నారాయణపూర్ చెరువు కట్ట ఎత్తు పెంపు నేపథ్యంలో వెంటనే అధికారికంగా ముంపు గ్రామాలుగా ప్రకటించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పుల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఎల్లపల్లి పంపుల ద్వారా నీటిని నారాయణపూర్ చెరువులోకి తరలిస్తున్నారని, నారాయణపూర్ చెరువు కట్ట ఎత్తు పెంచి రిజర్వాయర్‌గా మార్చే ప్రక్రియ జరుగుతున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.23 కోట్ల నిధులు విడుదలైనట్లు పేర్కొన్నారు. చెరువు కట్ట ఎత్తు పెంచితే చెరువు కింద ఉన్న నాలుగు గ్రామాలకు ముంపు ప్రమాదం మరింత తీవ్రంగా



మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నీటి ప్రభావంతో గ్రామాల్లోని కొన్ని ఇళ్ల గోడలు తడిసి దెబ్బతింటున్నాయని, భవిష్యత్తులో ఇళ్లు, వ్యవసాయ భూములు నీట మునిగే ప్రమాదం ఉందని గ్రామస్తులు తీవ్ర భయాందోళనలో ఉన్నారని కొప్పుల వెంకటేష్ తెలిపారు. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ గ్రామస్తులు గత 16 రోజులుగా రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూ తమ నిరసనను తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమస్యను అత్యంత మానవతా దృక్పథంతో పరిగణించి, నారాయణపూర్, ఇస్తారుపల్లి, మంగపేట, చర్లపల్లి గ్రామాలను వెంటనే ముంపు గ్రామాలుగా అధికారికంగా ప్రకటించాలని కొప్పుల వెంకటేష్ కోరారు. అలాగే మంత్రి స్వయంగా నాలుగు గ్రామాలను సందర్శించి,

గ్రామస్తుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, వారి ఆవేదనను తెలుసుకుని వెంటనే ముంపు గ్రామాలుగా ప్రకటించే ప్రక్రియను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలు, ఇళ్లు, భూములు, జీవనాధారాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొప్పుల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల అధ్యక్షుడు ముక్కెర గంగరాజు యాదవ్, జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భూత్కూరి మధు, కొడిమ్యాల మండల అధ్యక్షుడు దుబ్బాక అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి సేవలో మంత్రి పొన్నం ప్రభాకర్

**• నెల రోజుల పాటు అన్నదాన వితరణ మంత్రి**





**భీమదేవరపల్లి, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని శ్రీ వీరభద్రస్వామి (భద్రకాళి సమేత) దేవాలయంలో వీరభద్ర స్వామి వారి దీక్షోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. గత 2004 నుంచి కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం, భక్తులు 27 రోజుల పాటు "వీరన్న మాల" ధరించి స్వామివారిని నిష్టతో సేవిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడితే వీరభద్ర స్వామి మాల ధరిస్తానని ఎన్నికలకు ముందు మొక్కుకున్న రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన మొక్కును చెల్లించుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి మంత్రి బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయన స్వయంగా వీరన్న మాల ధరించి 27 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలనాపరమైన బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ భగవంతునిపై ఉన్న అపారమైన నమ్మకంతో మంత్రి ఈ దీక్షలో పాల్గొన్నారు. అంతేకాకుండా, గత మూడేళ్లుగా తన సొంత నిధులతో స్వాములకు, భక్తులకు నెల రోజుల పాటు నిరంతర అన్నదానం, ఉదయం అల్పాహారం, పాల వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భక్తులందరికీ ఆయురారోగ్యాలు, సంతాన ప్రాప్తి, సకల దోష నివారణ కలగాలని మరియు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# రామంతపూర్ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థుల అల్పాహారాన్ని పరిశీలించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు




**ఉప్పల్ ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. అల్పాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి, రుచి చూశారు. వారానికి ఐదు రకాల టిఫిన్స్‌తో పాటు విద్యార్థులకు పాలు అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు. అల్పాహారం నాణ్యత బాగుందని ప్రతినిధుల అభిప్రాయం. అల్పాహారం తీసుకువచ్చే డబ్బాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత బాగుందని, అయితే అల్పాహారం తరలించే డబ్బాలను



ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్కూల్‌లో మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించాలిరామంతపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో సరిపడా తరగతి గదులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు సోలార్ ప్యానళ్ల కింద చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు సరిపడా తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పాఠశాలలో తగినంత నీటి సౌకర్యం లేకపోవడంతో తాగునీరు, వాష్‌రూమ్‌ల వినియోగానికి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు సైకిళ్లు పెట్టుకునేందుకు ప్రత్యేక స్థలం లేక రోడ్డుపైనే సైకిళ్లు వదిలేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలి పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఇప్పటికే అధికారుల, పాలకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించలేదని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత ఉన్నతాధికారులు రామంతపూర్ పాఠశాలను స్వయంగా పరిశీలించి, తరగతి గదులు, తాగునీరు, వాష్‌రూమ్‌లు, సైకిల్ పార్కింగ్ తదితర మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోసుల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు టి. రవీందర్ రావు పాల్గొన్నారు.

# తైక్వాండో సీనియర్స్ విభాగంలో సూర్యప్రకాశ్‌కు స్వర్ణం




**హైదరాబాద్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** లాల్‌దర్వాజా బాలాగంజ్‌కు చెందిన డాక్టర్ ఎస్. సూర్యప్రకాశ్ తొలి వరల్డ్ ఓపెన్ తైక్వాండో చాంపియన్‌షిప్2026లో స్పీడ్ పంచింగ్ సీనియర్స్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం సాధించి ప్రతిభ చాటారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో సూర్యప్రకాశ్ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. విజేతకు తైక్వాండో అంతర్జాతీయ కోచ్, నాగర్‌కర్నూల్ తైక్వాండో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు రాథోడ్ నాయక్ గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.

# శాసనసభ ఎస్సీ కులాల సంక్షేమ కమిటీ తొలి భేటీ..

**• దళితుల సంక్షేమంపై చర్చ..**



**హైదరాబాద్ ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని తెలంగాణ శాసనసభ స్పీకర్ ఛాంబర్ అసెంబ్లీ భవనంలో సోమవారం షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ తొలి సమావేశం జరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత సంక్షేమ పథకాల ప్రభావంపై సమీక్ష చేపట్టాలని సభ్యులు సూచించారు. ఎస్సీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, ఉపాధి, గృహ, భూ పంపిణీ, ఆర్థిక అభివృద్ధి పథకాల అమలుపై చర్చ జరిగింది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గురుకులాలు, హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, విద్యా అవకాశాలు, ఉపాధి కల్పన వంటి అంశాలపై జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించాలని సమావేశం ప్రతిపాదించింది. ప్రభుత్వ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల నుంచి సమగ్ర వివరాలు తీసుకుని, అవసరమైతే జిల్లాల పర్యటనలు చేపట్టాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కె.మాణిక్ రావు, విజయుడు, కౌన్సిల్ సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యతోపాటు ఆయా సభల అధికారులు పాల్గొన్నారు.

# 43వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ 43వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు అందించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పొన్నం లక్ష్మి మొండయ్య, కార్పొరేటర్లు తోట అనిల్, ఏపీపి చంద్ర, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల భూములను 22/ఏ నుంచి తొలగించాలి..

**• బాధితుల పక్షాన కలెక్టరేట్ ముట్టడి..**



**కరీంనగర్, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని రేకుర్తి, కొత్తపల్లి ప్రాంతాల్లో సుమారు 40 సంవత్సరాలుగా నివసిస్తున్న పేద ప్రజల భూములను ప్రభుత్వ నిషేధిత 22/ఏ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ బాధితులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్, నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రేకుర్తి, కొత్తపల్లి ప్రాంతాల్లో పేద ప్రజలు దశాబ్దాలుగా తమ భూముల్లో నివసిస్తూ ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సుదీర్ఘకాలంగా తమ ఆధీనంలో ఉన్న భూములను 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల భూములను 22/ఏ జాబితా నుంచి తొలగించి, వారికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. బాధితుల సమస్యను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే పరిశీలించి తగిన పరిష్కారం చూపాలని కోరారు. బాధితులకు అండగా నిలిచి, వారి సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.



# మరుభూమికి మానవత్వం నేర్పిన మహోన్నతుడు ముహమ్మద్ ప్రవక్త..

**• మిలాదున్నబీ సందర్భంగా ప్రత్యేక కథనం..**

**కరీంనగర్, ఆగస్టు 24 (పిసి డబ్ల్యూ న్యూస్):** ముహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాదున్నబీ సందర్భంగా మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ అధ్యక్షులు ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్ ప్రవక్త ముహమ్మద్ బోధించిన మానవతా విలువలను గుర్తుచేశారు. యుద్ధ పరిస్థితుల్లోనూ మానవత్వాన్ని, నైతిక విలువలను కాపాడాలని ప్రవక్త ముహమ్మద్ తన అనుచరులకు బోధించారని ఆయన పేర్కొన్నారు. మాయోపాయాలు, వంచన, కుట్రలకు పాల్పడకూడదని, విశ్వాస భంగం చేయరాదని, పిల్లలు, స్త్రీలు, వృద్ధులను హతమార్చకూడదని, చిత్రహింసలకు పాల్పడకూడదని ఆయన సూచించారని తెలిపారు. అదేవిధంగా ఖర్జూరపు చెట్లు, ఫలాలు ఇచ్చే చెట్లకు నష్టం కలిగించరాదని యుద్ధ నైతిక నియమాల్లో భాగంగా బోధించారని చెప్పారు. ఆత్మరక్షణ తప్పనిసరి అయిన పరిస్థితుల్లో యుద్ధం చేయాల్సి వచ్చినప్పటికీ, యుద్ధభూమిలోనూ మానవతను, నియమాలను



పాటించాలని ప్రవక్త సూచించారని ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ అన్నారు. యుద్ధం నుంచి విరమించిన శత్రువులను క్షమించడం, వారిపై ప్రతీకారం తీర్చుకోకుండా దయ చూపడం ఆయన జీవితంలో కనిపించే గొప్ప మానవతా లక్షణాలని పేర్కొన్నారు. ప్రవక్త ముహమ్మద్ చేసిన యుద్ధాలను కేవలం మత వ్యాప్తి కోసం జరిగినవిగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాలను ఏకపక్షంగా చూడటమేనని ఆయన అన్నారు. ఆత్మరక్షణతో పాటు దౌర్జన్యానికి గురైన ప్రజల రక్షణ వంటి పరిస్థితుల నేపథ్యంలో జరిగిన సంఘటనలను చారిత్రక సందర్భంలో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రవక్త ముహమ్మద్ మరియు ఆయన అనుచరులపై జరిగిన హింస, అణచివేతను కూడా చరిత్రలో భాగంగా పరిశీలించాలని ఆయన సూచించారు. చివరకు మక్కా విజయం సాధించిన సమయంలో ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉన్నప్పటికీ క్షమాభిక్ష, దయకు ప్రాధాన్యత ఇచ్చిన సంఘటనలను మానవత్వానికి గొప్ప ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. యుద్ధాలు చేసిన ఏకైక ప్రవక్త ముహమ్మద్ కాదని, ప్రపంచ చరిత్రలో వివిధ కాలాల్లో దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసిన మహనీయులు, ప్రవక్తలు ఉన్నారని తెలిపారు. ఈ విషయాలను తెలుసుకోవాలంటే చరిత్రతో పాటు వివిధ మత గ్రంథాలను కూడా సమగ్రంగా అధ్యయనం చేయాలని, కేవలం వాట్సాప్ సందేశాల ఆధారంగా చరిత్రను అర్థం చేసుకోవడం సరికాదని ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్ అన్నారు. మిలాదున్నబీ సందర్భంగా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం, క్షమాగుణం, మానవత్వం వంటి విలువలు మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు.

# 22ఎపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది.. ప్రతిపక్షాల డ్రామాలెందుకు?




**బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** 22ఎ నిషేధిత భూముల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే ప్రతిపక్షాలు అనవసరంగా డ్రామాలు చేయడం ఎందుకని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అనేక భూదందాలు జరిగాయని ఆరోపించారు. ధరణి పేరుతో ఎంతోమంది ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో భూ సమస్యలతో బాధపడిన ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం న్యాయం చేసేందుకు చర్యలు చేపడుతోందన్నారు. 22ఎ భూముల సమస్యపై ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సైతం సమస్యపై విచారణ జరుపుతూ, త్వరితగతిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 22ఎ పరిధిలో భూములు ఉన్న ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందని, అధికార యంత్రాంగం విచారణ పూర్తిచేసి న్యాయం చేసే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రతిపక్షాలు రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం మానుకోవాలని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన సూచించారు.

# దారుస్సలాంలో బెలూన్లను ఎగురవేసిన ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ , గులాం అహ్మద్ హుస్సేన్...

**కరీంనగర్, ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని ఈద్ మీలాదునబి సందర్భంగా ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం కేంద్ర కార్యాలయం హైదరాబాద్ దారుస్సలామ్ హెడ్ క్వార్టర్స్ లో సోమవారం ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెలూన్లను యాఖుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్, ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ జఫర్ లు కలిసి 12 కొత్త బెలూన్లను ఎగురవేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని చలో హైదరాబాద్ జల్సా రహమతులిల్ ఆలమీన్ ఆధ్యాత్మిక సదస్సు లో భాగంగా ప్రతి సంవత్సరం హైదరాబాద్ దారుసలాం హెడ్ క్వార్టర్లో 12 బెలూన్లను 2008 నుండి తన స్వంత ఖర్చుతో ఆనవాయితీగా ఎగరవేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ మాట్లాడుతూ.. గులాం అహ్మద్ హుస్సేన్ ఎంఐఎం పార్టీలో తెలంగాణ జిల్లాల నుండి నిత్యం పార్టీ అభివృద్ధి కోసం పరితపించే నిబద్ధత కలిగిన నాయకుడని, ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం మిలాదున్నబి ఆధ్యాత్మిక సదస్సు తో పాటు, మార్చి లో నిర్వహించే ఎంఐఎం పార్టీ



ఆవిర్భావ దినోత్సవం రోజున కరీంనగర్ నుండి వచ్చి, లక్షలాది రూపాయల ఖర్చుతో, తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాలను గులాం అహ్మద్ శిరసావహించి, 12 బెలూన్లను హైదరాబాద్ దారుసలాం హెడ్ క్వార్టర్ లో విధిగా ఎగుర వేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ లోని జిల్లాల నుంచి జల్సా రహ్మతుల్ లిల్ ఆలమిన్ కు వచ్చే ఎంఐఎం నాయకులు, కార్యకర్తల కోసం సిటీ కన్వెన్షన్ సెంటర్ లో భోజన వసతి ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకుడు షెహబాజ్, కరీంనగర్ ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం, మాజిద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, నాయకులు అబ్దుల్ గఫ్ఫార్, ఎంఏ సలీం, ఖాజ మజహరోద్దీన్, ఫసియుద్దీన్ ఖాలీద్, అబ్దుల్లా ఖాన్, ఆమెర్, వలి, గౌస్ మొహియుద్దీన్, గాలిబోద్దీన్, ఫహీం అహ్మద్, ఇమ్రాన్, మహమూద్ తదితరులున్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల, విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేపీ సమరభేరి..

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ల నిరాహార దీక్షకు సంఘీభావంగా, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కరీంనగర్‌లో నిరసన దీక్ష చేపట్టిన బిజెపి జిల్లా శాఖ...**

**ఫీజు రియంబర్స్మెంట్ బిక్ష కాదు.. విద్యార్థుల హక్కు...**

**బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**






**కరీంనగర్ టౌన్ ఆగస్టు 24(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. ఇందులో భాగంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆగస్టు 24, 25 తేదీల్లో చేపడుతున్న రెండు రోజుల నిరాహార దీక్షకు సంఘీభావంగా.. కరీంనగర్ బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్ బస్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన దీక్ష చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి ల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు అర్ధాంతరంగా ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందని మండిపడ్డారు. కాలేజీ యాజమాన్యాలు ఫీజుల చెల్లింపు కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తుండటంతో సర్టిఫికెట్లు అందక, పరీక్షలకు హాజరుకాక విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదని, అది విద్యార్థుల హక్కు అని , ప్రభుత్వం తక్షణమే స్పందించి పేరుకుపోయిన బకాయిలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "విద్యార్థుల హక్కుల కోసం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని వీడి బకాయిలను విడుదల చేయకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి , ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, అడిచెర్ల రాజు, అవదుర్తి శ్రీనివాస్, కార్పొరేటర్ కొమురయ్య, నాయకులు పెద్దపల్లి జితేందర్, గుంజేటి శివ, సుధాకర్ పటేల్, వెంకటేష్ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ లు ఫీజు రియంబర్స్మెంట్ వైఖరి పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని తప్పు పట్టారు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా తక్షణమే రూ.12 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలగాని శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి,కన్నా కృష్ణ ,సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ రావు, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహరాజు, చేపూరి సత్యం మీడియా కన్వీనర్ కటకం లోకేష్ మండల అధ్యక్షులు మడిశెట్టి సంతోష్, కంది రాజిరెడ్డి ,చింతం శ్రీనివాస్ ,తనకు సాయికృష్ణ, పాదం శివరాజ్, కార్పొరేటర్ లు బండ రమణ రెడ్డి, దేశీ శిల్పా పెద్దపల్లి శ్రీలేఖ ,తాటి ప్రభావతి మాసం గణేష్ ,భూపతి రవీందర్, తోట అనిల్. టీంకు, ఒంటెల సత్యనారాయణ రెడ్డి ,మహిళా మోర్చఅధ్యక్షులు గుర్రాల నిర్మల రెడ్డి , ఎస్టి మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతె గంగారెడ్డి , వెంకట్ రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆడి చెర్ల రాజు రమేష్ దూలం కిరణ్, ఆవుల తిరుపతి ,రవి ప్రసాద్ గుర్రం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిణయ వేడుకలో వెల్లివిరిసిన ఆప్యాయతలు

**- ఆసిఫ్ అలీ సాజిద్ డాక్టర్ కరిష్మాలను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల**

**- బంధు మిత్రుల అభినందనల నడుమ స్నేహ బంధాలతో హృదయాలను తాకిన నిశ్చితార్థ మహోత్సవం**





**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ కుమారుడు ఆసిఫ్ అలీ సాజిద్, జనాబ్ షేక్ ముజీబ్ కుమార్తె డాక్టర్ కరిష్మాల నిశ్చితార్థ వేడుక సోమవారం హైదరాబాద్‌లోని ఓ ప్యాలెస్‌లో అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. బంధుమిత్రులు, ఆత్మీయులు, పలువురు ప్రముఖుల సమక్షంలో సాంప్రదాయబద్ధంగా సాగిన ఈ వేడుక నూతన వధూవరుల జీవితంలో మరుపురాని మధుర ఘట్టంగా నిలిచింది. ఈ ఆనంద వేడుకకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక అతిథిగా హాజరై నూతన జంట ఆసిఫ్ అలీ సాజిద్ డాక్టర్ కరిష్మాలను ఆప్యాయంగా ఆశీర్వదించారు. సుమారు రెండు గంటల పాటు వేడుకలో ప్రశాంతంగా గడిపిన మంత్రి, కుటుంబ సభ్యులు, ఆత్మీయులతో ఎంతో ఆత్మీయంగా ముచ్చటించారు. నూతన దంపతులు భవిష్యత్తులో కలకాలం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో, ఆనందమయమైన వైవాహిక జీవితాన్ని గడపాలని మంత్రి హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఆయన రాకతో ఈ నిశ్చితార్థ మహోత్సవంలో మరింత శోభ, ప్రత్యేకత సంతరించుకున్నాయి. ఈ శుభకార్యంలో తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు సహా పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేశారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయుల ఆనందోత్సాహాల నడుమ సాగిన ఈ వేడుక అందరి హృదయాలను హత్తుకునేలా, అమితమైన ప్రేమను పంచేలా ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

# ప్రైవేట్ విద్యా బాధితుల నిరసన ర్యాలీ..

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో ర్యాలీ..**





**కరీంనగర్, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రైవేట్ విద్యా రంగంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యా బాధితుల నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులపై ఆర్థిక భారం పడకుండా, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలకు ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యా రంగానికి చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. జెండాలు, బ్యానర్లు చేతబట్టి నినాదాలు చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రైవేట్ విద్యా బాధితుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు.

# పలమనేరు ప్రైవేట్ పట్టాదారుల సమస్యల పరిష్కారానికి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం

**వాక్ఫ్ బోర్డు నిషేధిత జాబితా నుంచి సర్వే నం. 963, 964ల తొలగింపునకు చర్యలు**

**కలెక్టర్ నివేదికను పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఫరూక్**



**నంద్యాల, ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పలమనేరు పరిధిలోని ప్రైవేట్ పట్టాదారుల భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సానుకూలంగా స్పందించారు. నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పలమనేరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పలమనేరు పరిధిలోని ప్రైవేట్ రెసిడెన్షియల్ సర్వే నంబర్లు 963, 964 లను గతంలో పొరపాటున వాక్ఫ్ బోర్డు పరిధిలోకి చేర్చారని మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల స్థానిక పట్టాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సదరు సర్వే నంబర్లను వాక్ఫ్ బోర్డు నిషేధిత జాబితా నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను సావధానంగా విన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్ చిత్తూరు జిల్లా కలెక్టర్ సమర్పించిన విచారణ (ఇన్వెస్టిగేషన్) నివేదికను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సర్వే నంబర్లు 963, 964 లను సమీక్షించి, నిషేధిత పరిధి నుంచి తొలగించి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పలమనేరు నియోజకవర్గ నాయకులు న్యాయమతుల్లా, అబ్దుల్ ఖాదర్, సయ్యద్ మస్తాన్, రామచంద్రయ్య, ఆనంద్ బెన్ తదితరులు పాల్గొన్నారు.



# అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి

**కర్నూలు ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అర్జీదారులతో నేరుగా మాట్లాడి సంతృప్తికరంగా సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, స్పష్టమైన ఎండార్స్మెంట్ అందచేసి గడువు లోపు అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కరించే అధికారి ప్రతి అర్జీ ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వాస్తవాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. రీ ఓపెన్ అయిన కేసుల పై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వివిధ శాఖలో పెండింగ్లో ఉన్న అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న 'రీ–ఓపెన్', 'ఇంప్రాపర్ రెడ్రెసల్' కేసులను పూర్తిగా తగ్గించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివ ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంచలన హత్య కేసులో నిందితుడు సాదిక్ ఖాన్ అరెస్ట్

**కాకినాడ ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పిఠాపురం పంచాయతీరాజ్ శాఖ ఏఈ తిల్లపూడి నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య ఆత్మహత్య ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ సాదిక్ ఖాన్‌ను కాకినాడ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఈ నెల 22న అతడిని అదుపులోకి తీసుకున్నాయి. సూసైడ్ నోట్లు, మతమార్పిడి ఆరోపణలు, బెదిరింపులు, జగదీష్ రెడ్డి మరణానికి సంబంధించిన అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మొబైల్ ఫోన్లు, డిజిటల్ ఆధారాలు, సీసీటీవీ, కాల్ డేటా, వైద్య రికార్డులు, బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నారు. నిందితుడిని ట్రాన్సిట్ వారెంట్‌పై కాకినాడకు తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచినట్లు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

# హాస్టళ్లలో ఆహార నాణ్యతపై రాజీ వద్దు: మంత్రి సవిత

**ఆలూరు ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించే విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అధికారులను, వార్డెన్లను ఆదేశించారు. ఆలూరులో హాస్టళ్ల నిర్వహణపై నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులకు వడ్డించే ముందు వార్డెన్లు స్వయంగా ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను నిర్ధారించాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా వార్డెన్లు హాస్టళ్లలో అందుబాటులో ఉండాలన్నారు. హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైన ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం సీఎస్ఆర్ నిధులు, వ్యాపారవేత్తల సహకారం వినియోగించుకోవాలని సూచించారు.

# ప్రజా ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ: ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు ఆగస్టు 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఎస్పీ స్వయంగా తెలుసుకున్నారు. ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, పార్థసారథి, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# పంత్ సరికొత్త చరిత్ర..

భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మరో అరుదైన చారిత్రాత్మక రికార్డును సాధించాడు. విదేశాల్లో లేదా న్యూట్రల్ వేదికల్లో జరిగిన టెస్టుల్లో భారత వికెట్ కీపర్‌గా అత్యధిక పరుగులు సాధించిన లెజెండరీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ పేరిట ఉన్న ఆల్ టైమ్ రికార్డును పంత్ బ్రేక్ చేశాడు. కొలంబో వేదికగా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్ రెండో రోజు ఆటలో పంత్ ఈ ఘనతను నమోదు చేశాడు. ఈ విభాగంలో 2500 పరుగుల మార్కును దాటిన పంత్, ధోనీ సాధించిన 2496 పరుగుల రికార్డును అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ధోనీ 32.84 సగటుతో ఆ పరుగులు చేయగా, పంత్ దాదాపు 42 సగటుతో ఈ మైలురాయిని అందుకోవడం గమనార్హం. ఈ లిస్టులో ఫరూక్ ఇంజనీర్ (1209 రన్స్), సయ్యద్ కిర్మాణి (1109 రన్స్), కిరణ్ మోరే (901 రన్స్) తర్వాతి స్థానాల్లో నిలిచారు.. ఈ రికార్డు నమోదు కావడానికి ఒక రోజు ముందు పంత్ మైదానంలో తీవ్ర గాయానికి లోనయ్యాడు. మొదటి రోజు ఆట మూడో సెషన్‌లో శ్రీలంక పేసర్ లహిరు కుమార వేసిన షార్ట్ పిచ్ బంతిని పుల్ చేసే క్రమంలో పంత్ ఎడమ చేతి మణికట్టుకు గాయం అయింది. నొప్పితో విలవిల్లాడిన పంత్ కు భారత జట్టు ఫిజియో ఐస్ ప్యాక్ పెట్టి కట్టు కట్టినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ తీవ్ర అసౌకర్యంగా అనిపించడంతో 15 బంతుల్లో 3 పరుగులు చేసిన తర్వాత 58వ ఓవర్లో పంత్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు. గాయం తీవ్రత భయపెట్టినప్పటికీ, రెండో రోజు ఉదయం భారత్ ఆరో వికెట్ కోల్పోయిన తర్వాత పంత్ తిరిగి బ్యాటింగ్ కు వచ్చాడు. అసిథ ఫెర్నాండో, ఇతర లంక పేసర్లు వరుసగా బౌన్సర్లతో దాడి చేస్తూ అతడి భుజానికి కూడా బంతులు తాకించినా పంత్ ఏమాత్రం లెక్క చేయలేదు. నొప్పిని భరిస్తూనే మరో వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ తో కలిసి జట్టు ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించాడు. ఇద్దరూ కలిసి సమయోచిత భాగస్వామ్యంతో లంక బౌలర్లను దీటుగా ఎదుర్కొని స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లారు. శ్రీలంక బౌలర్లు తీవ్రంగా ఒత్తిడి తెస్తున్న సమయంలో పంత్ చూపిన అంకితభావం జట్టుకు కొండంత బలాన్ని ఇచ్చిందనడంలో సందేహం లేదు. ఇక వీళ్లిద్దరూ సాధికారికంగా



బ్యాటింగ్ చేస్తూ, అబేధ్యమైన ఏడో వికెట్ కు 112 పరుగులు జోడించారు. లంచ్ విరామ సమయానికి టీమిండియా 112 ఓవర్లలో 6 వికెట్లకు 419 పరుగులు చేసింది. పంత్ (63 బ్యాటింగ్)తో పాటు జురేల్ (59 బ్యాటింగ్) అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. ఫెర్నాండోకు నాలుగు వికెట్లు దక్కాయి. ఇప్పటికే గాలే టెస్ట్ లో భారత్ 165 రన్స్ తో గెలిచి సిరీస్ లో 1-0 లీడ్ లో ఉండగా, కొలంబోలోనూ పంత్ పోరాటంతో జట్టు పటిష్ట స్థితికి చేరింది.

# భారీ స్కోర్ వద్ద భారత్ డిక్లేర్డ్!

## • ధ్రువ్ జురెల్ అజేయ శతకం

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా భారీ స్కోర్ చేసింది. ధ్రువ్ జురెల్(177 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్‌ను భారత్ 503/9 భారీ స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసింది. రిషభ్ పంత్(89 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. తొలి రోజు ఆటలో దేవదత్ పడిక్కల్(193 బంతుల్లో 12 ఫోర్లతో 117) సెంచరీతో చెలరేగగా.. శుభ్‌మన్ గిల్(108 బంతుల్లో 6 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించిన సంగతి తెలిసిందే. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో(4/106) నాలుగు వికెట్లు తీయగా..ప్రభాత్ జయసూర్య కేశర నువాంత్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. లాహిరు కుమారాకు ఒక వికెట్ దక్కింది. అనంతరం శ్రీలంక బ్యాటింగ్‌కు దిగగా 2 బంతులు పడగానే వర్షం అంతరాయం కలిగించింది. ఆ తర్వాత ఆట తిరిగి ప్రారంభం కాగా.. శ్రీలంక 3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 8 పరుగులు చేసింది. లాహిరు ఉడారా(1) ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా.. ప్రభాత్ జయసూర్య(2)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. వర్షం కారణంగా రెండో రోజు 56 ఓవర్ల ఆటనే సాధ్యమైంది. 300/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓవర్‌నైట్ బ్యాటర్ సారాన్ష్ జైన్(6) రెండు పరుగులు మాత్రమే చేసి అసితా ఫెర్నాండో బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దాంతో తొలి రోజు ఆటలో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన రిషభ్ పంత్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. ధ్రువ్ జురెల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. తనదైన శైలిలో చెలరేగిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా పంత్ భారీ షాట్లతో లంకబౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో పంత్ 81 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకోగా.. ధ్రువ్ జురెల్ 97 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. దాంతో భారత్ 419/6 స్కోర్ వద్ద లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో పంత్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. అయితే అతన్ని కుశార నువాంత క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో ఏడో వికెట్‌కు నమోదైన 112



పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి మానవ్ సుతార్ రాగా.. ధ్రువ్ జురెల్ తన జోరును కొనసాగించాడు. ఆచితూచిన ఆడిన మానవ్ సుతార్(18)ను ప్రబాత్ జయసూర్య కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చగా.. సిరాజ్‌తో కలిసి ధ్రువ్ జురెల్ రెండో సెషన్‌ను ముగించాడు. వర్షం కారణంగా కాస్త ముందుగానే ఈ సెషన్ ముగిసింది. ఆఖరి సెషన్‌లో దూకుడుగా ఆడిన ధ్రువ్ జురెల్ 171 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఆ వెంటనే భారీ సిక్సర్‌తో ధ్రువ్ జురెల్ తన జోరు కనబర్చగా.. సిరాజ్(3) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. దూకుడుగా ఆడిన ధ్రువ్ జురెల్ వేగంగా పరుగులు రాబట్టి జట్టు స్కోర్‌ను 500 ధాటించాడు. ఆ వెంటనే భారత్ తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది.

# యశస్వి జైస్వాల్‌కు భారీ ఊరట!

టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు భారీ ఊరట లభించింది. శ్రీలంక ప్లేయర్ అసిత ఫెర్నాండోతో గొడవ పడిన ఘటనలో ఐసీసీ జరిమానాతో సరిపెట్టింది. యశస్వి జైస్వాల్‌తో పాటు అసిత ఫెర్నాండో మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. ఈ ఘటనలో యశస్వి జైస్వాల్‌దే తప్పంటూ మాజీ క్రికెటర్లు, కామెంటేటర్లు తీర్పు ఇచ్చారు. దాంతో యశస్వి జైస్వాల్‌పై నిషేధం పడుతుందని అంతా అనుకున్నారు. కానీ మ్యాచ్ రిఫరీ లెవెల్-1 నేరంగా పరిగణించి రూల్స్ ప్రకారం చర్యలు తీసుకున్నారు.

ఈ చర్యలకు సంబంధించి ఐసీసీ ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఆదివారం కొలంబో వేదికగా మొదలైన రెండో టెస్ట్ తొలి రోజున ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని లెవెల్ 1 రూల్‌ను ఉల్లంఘించిన శ్రీలంక పేసర్ అసితా ఫెర్నాండో, భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ల మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ మ్యాచ్ రిఫరీ చర్యలు తీసుకున్నారు. ఆర్టికల్ 2.12 ప్రకారం ఒక ప్లేయర్, సపోర్ట్ స్టాఫ్, అంపైర్‌తో భౌతిక ఘర్షణకు దిగడం నేరం.మ్యాచ్ ఫీజు కోతతో పాటు చెరో డీ మెరిట్ పాయింట్ కేటాయించారు. తమ తప్పులను ఫెర్నాండో, జైస్వాల్ అంగీకరించారు. దాంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే ఈ శిక్షలు ఖరారు చేస్తున్నాం. లెవెల్ 1 ఉల్లంఘనకు పాల్పడినప్పుడు కనీస శిక్షగా హెచ్చరిక, గరిష్టంగా ఆటగాడి మ్యాచ్ ఫీజులో 50 శాతం, ఒకటి లేదా



రెండు డీమెరిట్ పాయింట్స్ ఉంటాయి.'అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. కొలంబో వేదికగా ఆదివారం ప్రారంభమైన రెండో టెస్ట్‌లో యశస్వి జైస్వాల్ దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. అసిత ఫెర్నాండో వేసిన ఒకే ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు బాదాడు. ఆ తర్వాత ఫెర్నాండో ఒక అద్భుతమైన డెలివరీతో జైస్వాల్‌ను 45 పరుగుల వద్ద క్లీన్ బౌల్డ్ చేశాడు. వికెట్ తీసిన అనంతరం ఫెర్నాండో అత్యుత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ క్రమంలో అతను ఏదో మాట అన్నాడు. అది విన్న జైస్వాల్ ఆగ్రహంతో అతనిపైకి దూసుకెళ్లాడు. ఒకరికొకరు ఎదురెదురుగా నిలబడి నోరుపారేసుకున్నారు. ఈ క్రమంలో జైస్వాల్ హెల్మెట్ ఫెర్నాండో నుదుటికి తాకింది. దాంతో శ్రీలంక కెప్టెన్ ధనంజయ డిసిల్వా, వైస్ కెప్టెన్ కమిందు మెండిస్ జోక్యం చేసుకొని ఇద్దర్నీ విడదీసాడు.

# సీఎస్‌కే కోచ్‌గా దినేశ్ కార్తీక్‌ను నియమించండి

## • ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్ సూచన



టీమిండియా మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్‌ను చెన్నైసూపర్ కింగ్స్(సీఎస్‌కే) హెడ్ కోచ్‌గా నియమించాలని ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్ సూచించాడు. ఐదు సార్లు ఛాంపియన్ అయిన సీఎస్‌కేకు విదేశీ కోచ్‌ల కంటే స్థానిక వ్యక్తులే మెరుగైన సేవలు అందించగలరని మాథ్యూ హేడెన్ అభిప్రాయపడ్డాడు.చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) హెడ్ కోచ్‌గా 18 ఏళ్ల పాటు సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ఇటీవలే ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. అతను ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టగా.. సీఎస్‌కే నయా హెడ్ కోచ్ కోసం అన్వేషణ మొదలుపెట్టింది.తాజాగా ఈ వ్యవహారంపై మాట్లాడిన మాథ్యూ హేడెన్.. స్టీఫెన్ ఫ్లెమింగ్‌ను తప్పించడం సాహోసోపేతమైన నిర్ణయంగా పేర్కొన్నాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన మాథ్యూ హేడెన్.. దినేష్ కార్తీక్‌కు హెడ్ కోచ్ పదవి బాధ్యతలు ఇవ్వాలని చెప్పాడు. 'సీఎస్‌కే వంటి పెద్ద జట్టుకు విదేశీ కోచ్ కోచ్ కంటే స్థానిక నేపథ్యం ఉన్న కోచ్ మరింత అనుకూలంగా ఉంటారు. దినేష్ కార్తీక్‌కు చెన్నై క్రికెట్ సంస్కృతి బాగా తెలుసు. కాబట్టి సీఎస్‌కే హెడ్ కోచ్ పదవికి దినేష్ కార్తీక్ సరైన వ్యక్తి. ఐపీఎల్ నుంచి రిటైర్ అయిన తర్వాత దినేశ్ కార్తీక్.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి బ్యాటింగ్ కోచ్, కన్సల్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మార్గదర్శకత్వంలో ఆర్‌సీబీ 2025లో తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకోవడమే కాకుండా ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ టైటిల్ నిలబెట్టుకుంది. సీఎస్‌కే హెడ్ కోచ్ పదవి చేపట్టేందుకు దినేష్ కార్తీక్ సరిగ్గా సరిపోతాడు.'అని మాథ్యూ హేడెన్ చెప్పుకొచ్చాడు. కొత్త కోచ్ ఎంపికపై సీఎస్‌కే ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ పలువురు మాజీ ఆటగాళ్ల పేర్లు ప్రచారంలో ఉన్నాయి.ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ పేరు బలంగా వినిపిస్తోంది. ఫ్లెమింగ్ పర్యవేక్షణలో ఐదు టైటిళ్లు గెలిచిన సీఎస్‌కే.. గత మూడు సీజన్లలో దారుణంగా విఫలమైంది. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరలేకపోయింది. దాంతోనే అతన్ని సీఎస్‌కే తప్పించింది.

# కుల్దీప్ యాదవ్‌కు నిజంగా వైరల్ ఫీవరే

## స్పష్టం చేసిన బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్

టీమిండియా రిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు నిజంగా వైరల్ ఫీవరేనని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశాడు. అబద్ధం చెప్పి అతన్ని పక్కన పెట్టాల్సిన అవసరం తమకు లేదన్నాడు. శ్రీలంకతో కొలంబో వేదికగా ఆదివారం ప్రారంభమైన రెండో టెస్ట్‌కు కుల్దీప్ యాదవ్ దూరమైన సంగతి తెలిసిందే.వైరల్ ఫీవర్‌తోనే కుల్దీప్ యాదవ్ దూరమయ్యాడని ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు బీసీసీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. 'కుల్దీప్ యాదవ్ తన వైరల్ ఫీవర్ నుంచి పూర్తిగా కోలుకోలేదు. శ్రీలంకతో రెండో టెస్ట్‌కు అతను దూరమయ్యాడు. అవసరమైతే కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా కుల్దీప్ బరిలోకి దిగగలడు.'అని తెలిపింది.అయితే ఈ ప్రకటనను మెజార్టీ అభిమానులు విశ్వసించలేదు. వైరల్ ఫీవర్ పేరిట కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టు నుంచి తప్పించారని ఆరోపించారు. తొలి టెస్ట్‌లో కుల్దీప్ యాదవ్ ప్రభావం చూపలేకపోయాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో ఒకే ఒక్క వికెట్ తీయడంతో అతన్ని తప్పిస్తారనే ప్రచారం జోరుగా సాగింది. 33 ఏళ్ల సారాన్ష్ జైన్‌కు అవకాశం ఇస్తారనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే వైరల్ ఫీవర్ అంటూ బీసీసీఐ చేసిన ప్రకటనపై నెటిజన్లు సందేహం వ్యక్తం చేశారు. తొలి రోజు ఆట అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న సితాన్ష్ కోటక్‌ను మీడియా ప్రతినిధులు ఈ విషయంపై ప్రశ్నించగా.. తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఇదేం ప్రశ్న ఇలా ఎలా ఆలోచిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'ఇది ఏ మాత్రం సందర్భోచితమైన ప్రశ్న కాదు. కుల్దీప్ యాదవ్‌కు గాలే నుంచి వచ్చేటప్పుడే వైరల్ ఫీవర్ సోకింది. జట్టుకు ఆఫ్-స్పిన్నర్ అవసరమైతే.. కుల్దీప్ యాదవ్ అనారోగ్యానికి గురయ్యాడని చెప్పాల్సిన అవసరం మాకు లేదు. అతను ఆడే స్థితిలో లేనప్పుడు ఒకవేళ ఫిట్‌గా ఉంటే ఏం చేసేవారని అడగడం సరికాదు. ఇలా ఆలోచించడం కూడా అన్యాయం'అని సితాన్ష్ కోటక్ ఘాటుగా బదులిచ్చాడు. రిషభ్ పంత్ గాయం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సీరియస్ ఇంజ్యూరీ కాదని సితాన్ష్ కోటక్ తెలిపాడు. అతను తిరిగి బ్యాటింగ్ చేస్తాడని చెప్పాడు. మైదానంలో యశస్వి జైస్వాల్, అసితా ఫెర్నాండో గొడవపై స్పందిస్తూ.. ఆటలో ఇవన్నీ సహజమని అభిప్రాయపడ్డాడు. బౌలర్ ఏదో అన్నాడని, కానీ యశస్వి జైస్వాల్ అలా దూసుకెళ్తాడని తాను అనుకోలేదని చెప్పాడు. కుల్దీప్ యాదవ్ గైర్హాజరీతో 33 ఏళ్ల సరాన్ష్ జైన్ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 85 ఓవర్లలో 5 వికెట్లకు 300 పరుగులు చేసింది. దేవదత్ పడిక్కల్(193 బంతుల్లో 12 ఫోర్లతో 117) మరో శతకంతో చెలరేగగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(108 బంతుల్లో 6 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. రవీంద్ర జడేజా(43), యశస్వి జైస్వాల్(45) తృటిలో హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. క్రీజులో ధ్రువ్ జురెల్(7 బ్యాటింగ్)తో పాటు సరాన్ష్ జైన్(4 బ్యాటింగ్) ఉన్నాడు. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో మూడు వికెట్లు తీయగా.. లాహిరు కుమార, కేశర నువాంత తలో వికెట్ తీసారు.

# దేవదత్ పడిక్కల్ వరుస సెంచరీలు

శ్రీలంక పర్యటనలో భారత యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ అదరగొడుతున్నాడు. ఇటీవల గాలె వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో (167, 44) రాణించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. తాజాగా కొలంబో టెస్టులోనూ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ, మరో సెంచరీ నమోదు చేశాడు. అదివారం ప్రారంభమైన రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పడిక్కల్ 117 పరుగులతో రాణించాడు. దీంతో ప్రస్తుతం అందరి కళ్లు పడిక్కల్‌పై పడ్డాయి. ఛతేశ్వర్ పుజారా తర్వాత టెస్టుల్లో భారత్‌కు నెం 3 స్థానాన్ని భర్తీ చేయడం సవాల్‌గా మారింది. టెస్టుల్లో కీలకమైన ఈ వన్‌డౌన్‌లో పలువురు బ్యాటర్లను పరీక్షించి చూసింది. అయితే గతేడాది సాయి సుదర్శన్ సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయడంతో అతడే ఆ ప్లేస్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడు.



అప్పట్నుంచి నెం 3 స్థానానికి మేనేజ్‌మెంట్ కూడా సుదర్శన్ పేరునే పరిశీలిస్తుంది. ఈ లంక పర్యటనలో కూడా మొదట సుదర్శన్‌నే ఎంపిక చేసింది. అయితే అతడు గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో ఆ ఛాన్స్ పడిక్కల్‌కు వచ్చింది. అలా వచ్చిన అవకాశాన్ని పడిక్కల్ పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నాడు. ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని పరుగులు సాధిస్తున్నాడు. తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 167 పరుగుల భారీ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. నంబర్ 3 స్థానంలో కొంతకాలంగా ఫాస్ట్, స్పిన్ బౌలింగ్ రెండింటినీ సమర్థవంతంగా ఎదుర్కొనే టెస్టు బ్యాటర్ కోసం మేనేజ్‌మెంట్ అన్వేషిస్తోంది. అయితే ఈ సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో సెంచరీ నమోదు చేయడంతో పడిక్కల్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. సుదర్శన్ వచ్చినా జట్టులోంచి పడిక్కల్‌ను తీసివేయొద్దంటూ ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. తన ప్రదర్శనతోనూ పడిక్కల్ సెలక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. నిలకడగా రాణిస్తూ పరుగులు చేస్తుండడంతో ఈ ప్లేస్‌కు పడిక్కల్ సెట్ అయిపోయినట్లే అని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత టూర్‌లో రెండు సెంచరీలు సాధించినంత మాత్రాన పడిక్కల్‌ను అప్పుడే నెం 3 బ్యాటర్ అని కన్ఫర్మ్ అయిపోడానికి వీల్లేదు. ఎందుకంటే అతడికి అసలు పరీక్ష ఇప్పుడిప్పుడే మొదలవుతుంది. ఈ నిలకడను ఇలాగే కొనసాగిస్తేనే అతడికి వన్‌డౌన్‌లో అవకాశం ఉంటుంది. అంతేకానీ ఒకట్రెండు సిరీస్‌లకు మాత్రమే ఈ ప్రదర్శన పరిమితమైతే మాత్రం కనుమరుగైపోయే ప్రమాదం ఉంది. గతంలో ఎందరో క్రికెటర్లు వచ్చిన కొత్తలో అదరగొట్టేసి, ఆ తర్వాత తుస్సుమనిపించారు. వాళ్లంతా ఇప్పుడు కనుమరుగైపోయారు.

PCW తెలుగు దినపత్రిక



# దేవకన్యలా మెరిసిన మానస వారణాసి..





టాలీవుడ్ యంగ్ హీరోయిన్ మానస వారణాసి ఫెమినా మిస్ ఇండియా 2020 విజేత గా నిలిచారు. 'దేవకీ నందన వాసుదేవ' తో ఎంట్రీ ఇచ్చిన ఈ భామ ఇప్పుడు తన ట్రెడిషనల్ గ్రేస్‌తో కుర్రకారు గుండెలను కొల్లగొడుతోంది. హైదరాబాద్‌కే చెందిన ఈ ముద్దుగుమ్మ మిస్ వరల్డ్ 2021 పోటీల్లో టాప్-13లో నిలిచి దేశం గర్వపడేలా చేసింది. రీసెంట్‌గా రిలీజైన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో మంచి హిట్ కొట్టిన ఈ అందాల భామ, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లేటెస్ట్ ఫొటోషూట్ ప్రస్తుతం ఫ్యాన్స్‌ని మంత్రముగ్ధులను చేస్తోంది. 'బ్రీజ్' తాకిడికి రెక్కలు విప్పుకున్న అందం: మానస వారణాసి "బ్రషెడ్ బై ది బ్రయిజ్ "అంటూ ఇన్స్టాగ్రామ్‌లో పంచుకున్న పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. లైట్‌వెయిట్, పారదర్శకమైన శారీ డ్రేప్‌లో ఆమె కనిపించిన తీరు దేవకన్యను తలపిస్తోంది. ఇక ప్లెయిన్ వైట్ స్లీవ్‌లెస్, హై-నెక్ బ్లౌజ్‌తో రూపొందించిన ఈ మోడరన్ అండ్ ట్రెడిషనల్ కాంబినేషన్ ఆమెకు ఎంతో క్లాసీ అండ్ ఫ్రెష్ లుక్‌ని ఇచ్చింది. సింపుల్ జ్యువెలరీ.. సోయగం డబుల్: ఎక్కువ హడావుడి లేకుండా మినిమల్ టచ్‌తో ఆమె చేసిన ఈ ఫొటోషూట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సంప్రదాయబద్ధమైన సిల్వర్ ఝుంకాలు, చేతికి ఒక సన్నటి బ్రాస్‌లెట్ మాత్రమే ధరించి తన సహజ సౌందర్యాన్ని ప్రదర్శించింది. ఇక కామెంట్ బాక్స్‌లో నెటిజన్లు "ఏంజెల్", "అచ్చ తెలుగు అందం", "సూపర్బ్" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తూ లైకుల సునామీ సృష్టిస్తున్నారు. 'కపుల్ ఫ్రెండ్లీ' హిట్‌తో ఫుల్ జోష్: మోడలింగ్‌లో రాణించిన మానస వారణాసి, నటనలోనూ తన మార్క్ చూపిస్తోంది. సంతోష్ శోభన్ సరసన ఆమె నటించిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'కపుల్ ఫ్రెండ్లీ' బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ టాక్ తెచ్చుకోవడంతో ఈ భామ ఫుల్ ఖుషీగా ఉంది. ఇక అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో, యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ సినిమాతో నటిగా మానస తన స్థానాన్ని మరింత బలంగా సుస్థిరం చేసుకుంది. అందం, అభినయంతో పాటు హుందాతనంతో కూడిన సంప్రదాయ లుక్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది మానస వారణాసి. ఇక క్యూట్ అండ్ క్లాసీ ఫోజులతో కుర్రకారు మనసు దోచుకున్న ఈ తెలంగాణ బ్యూటీ, రాబోయే రోజుల్లో తెలుగు చిత్రసీమలో మరిన్ని బిగ్ ఆఫర్లతో సంచలనం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఓ ఇంటివాడైన టాలీవుడ్ నటుడు ప్రిన్స్..

## న్యూజిలాండ్ లో ఘనంగా వివాహం




టాలీవుడ్ యంగ్ హీరో ప్రిన్స్ సెసిల్ ఓ ఇంటివాడయ్యాడు. తన ప్రియురాలు సాయి ప్రతిమ మెడలో మూడు ముళ్లు వేసి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాడు. న్యూజిలాండ్‌లోని వనాకా ప్రాంతంలో అత్యంత సుందరమైన ప్రదేశంలో వీరి వివాహం హిందూ సంప్రదాయ పద్ధతిలో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు.

వివాహ వేడుకలో వధువు సాయి ప్రతిమ ఎరుపు రంగు పట్టుచీర, సంప్రదాయ ఆభరణాలతో మహారాణిలా మెరిసిపోగా, వరుడు ప్రిన్స్ ఐవరీ కలర్ ప్రింటెడ్ పైజామాలో రాజకుమారుడిలా కనిపించాడు. వీరి పెళ్లికి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోవడంతో, అవి క్షణాల్లో వైరల్ అయ్యాయి. ఈ నూతన జంటకు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు శుభాకాంక్షలు తెలుపుతూ కామెంట్లు పెడుతున్నారు.వీరిద్దరి ప్రేమకథ కూడా ఎంతో ఆసక్తికరంగా మొదలైంది. ప్రముఖ నటుడు ప్రియదర్శి ద్వారా ఒక కామన్ ఫ్రెండ్ వివాహ వేడుకలో ప్రిన్స్, సాయి ప్రతిమలకు తొలిసారి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం స్నేహంగా, ఆపై ప్రేమగా మారి ఇప్పుడు పెళ్లి పీటల వరకు చేరింది.'నీకు నాకు డ్యాష్ డ్యాష్' చిత్రంతో హీరోగా పరిచయమైన ప్రిన్స్, 'బస్ స్టాప్' సినిమాతో యువతలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'బిగ్ బాస్ తెలుగు' మొదటి సీజన్‌లో పాల్గొని తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. ఇటీవల 'డీజే టిల్లు', 'స్కంద' వంటి విజయవంతమైన చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ నటుడిగా తనను తాను నిరూపించుకుంటున్నాడు. ప్రస్తుతం ప్రిన్స్ మరికొన్ని ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు.

# 100 కోట్ల క్లబ్ దిశగా 'ఇరుముడి'

రవితేజ అంటే చాలు మాస్ ఆడియన్స్ ఊగిపోతారు. ఆయన సినిమాలలో యాక్షన్ ఉంటుంది .. ఎమోషన్ ఉంటుంది .. తనదైన కామెడీ ఉంటుంది. రొమాంటిక్ గా సాగిపోయే సాంగ్స్ ఉంటాయి. ఫైనల్ గా వీటన్నిటికీ మాస్ టచ్ ఉంటుంది. అయితే ఈ సారి మాత్రం ఆయన కాస్త డిఫరెంట్ గా డివోషనల్ టచ్ ఇస్తూ, 'ఇరుముడి' సినిమా చేశారు. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ నెల 21వ తేదీన భారీ ఓపెనింగ్స్ తో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టింది. తొలి రోజునే ప్రపంచవ్యాప్తంగా 24 కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసింది. మొదటి రోజునే హిట్ టాక్ రావడంతో, శనివారం నుంచి థియేటర్స్ పెంచవలసిన వచ్చింది. దాంతో ఈ సినిమా మరింత దూకుడు చూపిస్తూ వెళ్లింది. అలా మొదటి మూడు రోజులలో ఈ సినిమా 75 కోట్లకు పైగా గ్రాస్ ను రాబట్టింది. రెండు రోజులలోనే బ్రేక్ ఈవెన్ ను సాధించింది, రవితేజ కెరియర్లో చాలా వేగంగా ఈ స్థాయి వసూళ్లను రాబట్టిన సినిమాగా నిలిచింది. అలాగే రవితేజ కెరియర్లో యూ ఎస్ బాక్సాఫీస్ వైపు నుంచి, తొలి మిలియన్ డాలర్ మూవీగా నిలిచింది. ఇక సోమవారం రోజున కూడా ఈ సినిమా అదే జోరును కొనసాగిస్తుండటం విశేషం. 100 కోట్ల క్లబ్ లోకి ఈ సినిమా చేసే సమయం చాలా దగ్గరలోనే ఉంది. కూతురు పట్ల ఉన్న ప్రేమ .. ఆ కూతురును ఇచ్చిన అయ్యప్పస్వామి పట్ల భక్తి రవితేజ పాత్రలో ప్రధానమైన కోణాలుగా కనిపిస్తాయి. ఆడపిల్లలకు ఒక ఆశయం ఉండాలి .. వాళ్లు ధైర్యంగా పెరగాలి .. ఆదర్శంగా నిలవాలి అనే కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమాకి, పాటలు అదనపు బలంగా నిలిచాయి. విలేజ్ నేపథ్యంలోని హీరోయిజం .. విలేజ్ ను అడ్డాగా చేసుకుని దుర్మార్గాన్ని సాగించాలనుకున్న విలనిజం ఆవిష్కరణ ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. రవితేజ కెరియర్ లో గొప్ప హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని చెప్పచ్చు.



# వివాదంతో పెద్ద ప్రచారం కొట్టేసిన వర్ధమాన నటి



సినిమా ప్రమోషన్లలో వినూత్న పద్ధతులు పాటించడం ఈ రోజుల్లో సర్వసాధారణమైపోయింది. అయితే ఇటీవల కన్నప్ప, బ్లాస్ట్ చిత్రాల ద్వారా ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న వర్ధమాన నటి ప్రీతి ముకుందన్ పాల్గొన్న ఓ ప్రచార కార్యక్రమం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఓ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొనడానికి ఆమెను గ్రాండ్‌గా రథంపై ఊరేగింపుగా తీసుకెళ్లడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ ఊరేగింపు సందర్భంగా అందాల భామను ప్రత్యక్షంగా చూసేందుకు అభిమానులు, జనం భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. గంటల తరబడి వాహనాలు నిలిచిపోయి సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు మండిపడ్డారు. పబ్లిసిటీ స్టంట్ల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందంటూ పలువురు హితవు పలికారు ఇదే సమయంలో ప్రీతి ముకుందన్ కుటుంబ నేపథ్యం గురించి కూడా నెట్టింట ఒక ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్‌కు ఈ నటి మనవరాలు (గ్రాండ్ డాటర్) అంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఇందులో నిజం లేదని.. రామానుజన్ 1920లో తన 32వ ఏటనే సంతానం లేకుండా పరమపదించారని.. కాబట్టి ఆయనకు నేరుగా వారసులు ఎవరూ లేరని స్పష్టమవుతోంది. నెటిజన్లు అనుకుంటున్నట్లు రామానుజన్‌కు ప్రీతి ప్రత్యక్ష మనవరాలు కాకపోయినా ఆమె ఆయన కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం విశేషం. ప్రీతి ముకుందన్‌కు రామానుజన్ వరుసకు ముత్తాత (గ్రేట్-గ్రాండ్ అంకుల్) అవుతారు. రామానుజన్ తమ్ముడి కుమారుడే అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కర్నాటిక్ జాజ్ గిటారిస్ట్ గిటార్ ప్రసన్న (ప్రసన్న రామస్వామి) .. ఆయన సోదరి డాక్టర్ దీపా ముకుందన్. ఈ డాక్టర్ దీపా ముకుందన్ మరెవరో కాదు, హీరోయిన్ ప్రీతి ముకుందన్ తల్లే.

# నన్ను హీరోగా వద్దన్నారు..

## అయినా నా డైరెక్టర్ వినలేదు: అర్జున్ దాస్



అర్జున్ దాస్, అదితి శంకర్ జంటగా ఆగస్ట్ 28న సినిమా విడుదల

దక్షిణాదిలో వేగంగా ఎదుగుతున్న నటుడు అర్జున్ దాస్, తన కొత్త సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. అదితి శంకర్‌తో కలిసి ఆయన హీరోగా నటించిన తమిళ రొమాంటిక్ డ్రామా 'ఒన్స్ మోర్'. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడిన అర్జున్ దాస్, దర్శకుడు విఘ్నేశ్ శ్రీకాంత్ తనపై ఉంచిన నమ్మకాన్ని గుర్తుచేసుకున్నాడు. హీరోగా తనను తొలగిస్తే సినిమా నిర్మిస్తామని పలు నిర్మాణ సంస్థలు ముందుకు వచ్చినా, దర్శకుడు మాత్రం తన కోసమే నిలబడ్డారని వెల్లడించాడు.ఈ సందర్భంగా అర్జున్ దాస్ మాట్లాడుతూ, "చాలా కాలం క్రితం దర్శకుడు శ్రీకాంత్ ఈ కథతో నా దగ్గరకు వచ్చాడు. మా కామన్ ఫ్రెండ్, డైరెక్టర్ సూర్య నారాయణ్ మా ఇద్దరినీ పరిచయం చేశారు. శ్రీకాంత్ చెప్పిన లైన్ నాకు చాలా అందంగా అనిపించింది" అని తెలిపాడు. అయితే, ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఎదురైన సవాళ్లను దాస్ వివరించాడు."ఈ కథను చాలా నిర్మాణ సంస్థలకు శ్రీకాంత్ వినిపించాడు. కానీ వాళ్లలో చాలామంది 'హీరోని మార్చితే సినిమా చేస్తాం' అని చెప్పారు. కానీ అన్ని నిర్మాణ సంస్థలకూ శ్రీకాంత్ ఒకటే చెప్పాడు.. 'లేదు, నేను ఈ సినిమా అర్జున్ దాస్‌తోనే చేస్తాను' అని అతడు గట్టిగా చెప్పినట్లు" అర్జున్ దాస్ వెల్లడించాడు. ఎంతో కాలం ఎదురుచూసిన తర్వాత, దర్శకుడి ఆలోచనలతో ఏకీభవించిన నిర్మాత యువరాజ్ గణేశన్ ముందుకు రావడంతో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కిందని వివరించాడు.ఈ 'ఒన్స్ మోర్' చిత్రం ఈ ఏడాది ఆగస్ట్ 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అర్జున్ దాస్, అదితి శంకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, మోడల్ సోనా ఓలికల్ ఒక కీలక పాత్రలో కనిపించనుంది. మలయాళంలో 'హృదయం', తెలుగులో 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో సంచలనం సృష్టించిన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమకు సంగీత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.

# 'శుక్రాచార్యుడి యుద్ధరావం'.. ప్రశాంత్ వర్మ 'మహాకాళి' నుంచి అక్షయ్ ఖన్నా ఫస్ట్ గ్లింప్స్

ప్రశాంత్ వర్మ క్రియేటర్‌గా, పూజ కొల్లూరు దర్శకత్వంలో నిర్మాణం

బ్లాక్‌బస్టర్ చిత్రం 'హనుమాన్'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి మరో భారీ చిత్రాన్ని అందిస్తున్నారు. 'మహాకాళి' అనే టైటిల్‌తో రానున్న ఈ చిత్రం నుంచి 'శుక్రాచార్యుడి యుద్ధరావం' పేరుతో ఫస్ట్ గ్లింప్స్‌ను సోమవారం విడుదల చేశారు. ఇందులో రాక్షసుల గురువు శుక్రాచార్యుడి పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా నటిస్తున్నారు.



తాజాగా విడుదల చేసిన ఈ గ్లింప్స్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. »THE END BEGINS» (అంతం మొదలవుతుంది) అనే ట్యాగ్‌లైన్‌తో, గంభీరమైన వాతావరణంలో అక్షయ్ ఖన్నా లుక్, డైలాగ్ డెలివరీ ఆకట్టుకుంటున్నాయి. హనుమాన్ ప్రపంచానికి కొనసాగింపుగా వస్తున్న ఈ చిత్రంలో అసుర గురువు శుక్రాచార్యుడి పాత్ర ఎంత కీలకంగా ఉండబోతోందో ఈ గ్లింప్స్ స్పష్టం చేస్తోంది. ప్రశాంత్ వర్మ మార్క్ విజువల్స్, సౌండ్ డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ కథ, కాన్సెప్ట్ అందిస్తూ క్రియేటర్‌గా వ్యవహరించగా, పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. ఆర్‌కేడీ స్టూడియోస్ పతాకంపై రివాజ్ రమేష్ దుగ్గల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భూమి శెట్టి లీడ్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో అక్షయ్ ఖన్నాతో పాటు శ్రియా రెడ్డి, రోహిత్ సరాఫ్, సముద్రఖని, నాజర్, మురళీ శర్మ, రజత్ కపూర్ వంటి భారీ తారాగణం నటిస్తోంది. స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నారు.

ఈ చిత్రాన్ని 2027 జనవరి 8న సంక్రాంతి కానుకగా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. 'హనుమాన్' విజయం తర్వాత పీవీసీయూ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.